# పాడి గృహారాం

మధురాంతకం రాజారాం



శేషయ్యగారు తారురోడ్డుపైన బస్సు దిగే టప్పటికి నాలుగు బారల ప్రొద్దెక్కింది.

మట్టిబాట వెంట రెండు మైళ్ళు నడిచే సరికి దంతధావనం పూర్తయింది. ఇక ముఖం కడుక్కోడమే తరువాయి.

అక్కడ బాట కల్లంత దూరంలో రాతల కాలంనాటి పాత సత్రం ఒకటి ఉంది. దాని చుట్టూరా దట్టంగా చెట్లూ. సత్రానికి ఆవలివైపున ఓ దిగుడు బావీ ఉన్నాయి.

శేషయ్యగారు పళ్లు దోముకుంటున్న పుల్లను క్రింద పారవేశారు. గొడుగును ఓ చెట్టు కొమ్మకు తగిలించారు. అంగవస్త్రాన్ని తీపి బావిగట్టున ఉంచారు. పంచ పైకెగగట్టి మెట్లు దిగసాగారు. ఒకటి. రెండు. మూడు, ఆయన నాలుగో మెట్టు మీద కాలు పెట్టబోతున్నారు. దగ్గర్లో ఏదో శబ్దం వినిపించింది.

ఆయన తల పైకెత్తి చుట్టు ప్రక్కల కలయ చూచారు.

ఓ కోరమీసాల వ్యక్తి పైకి దేలి

వేపచెట్టు వేరు పైన నున్న దుమ్ము పోసి బిచువా నూరుతున్నాడు. శేషయ్యగారు అతణ్ని చూచారు. అతను శేషయ్యగారిని చూడడం లేదు.

రాని దగ్గును తెచ్చిపెట్టుకుని అయన 'ఏ వూరు' అని పలకరించారు.

అతడు ఉలిక్కి పడ్డాడు. కంగారుతో బిచువాను చొక్కాలోపల దాచేస్తూ లేచినిల్చున్నాడు.

"నిన్నేనయ్యా అడగడం? ఏ వూరు మీది?"

"ఏ వూరైతేనేం? మీ వూరు లాంటిపంచపాతకాల ఈ వూరు మాత్రం కాదు. ఇదే మావూరైతేనా, ఆ ముసలి పీనుగును మక్కెలిరగదన్ని వుండేవాణ్ని. ఏమిటనుకున్నారో. నా పేరు ఎల్లా రెడ్డి." అంటూ మీసం పైన చేయివేశాడు.

అతడి కళ్లు ఎర్రగా నిప్పులు గక్కుతున్నాయి.

"అసలు సంగతేమిటో చెప్పకుండా వుత్త పుణ్యానికి వూళ్లో వాళ మీద ఉరుముతా వెందుకూ?", అంటూ శేషయ్యగారు మెట్లు దిగి ముఖం కడుక్కోసాగారు.

ఆయనపై కొచ్చేసరికి కోరమీసాల ఎల్లారెడ్డి దిగులుగా అదే చెట్టు క్రింద కూర్చుని ఉన్నాడు.

"చెబితే మీరేం ఆర్చేరా, తీర్చేరా?" అన్నాడు ఎల్లారెడ్డి.

"ఆర్చగలననీ, తీర్చగలననీ పూచీ పడడానికి నేను నీ వకీల్నిగాను. కానీ నువ్వొక్క విషయం తెలుసుకోవడం మంచిది. ఈ వూళ్లో వ్యవహారంలోకి దిగని కుటుంబమూ, కోర్టు కెక్కని మనిషీ లేదు. ఐతే యింతవరకు కోర్టులో పరిష్కారమైన కేసు ఒక్కటీ లేదు. ఏ వ్యవహారమైనా పైసలా అయితే అది ఈ శేషయ్యవల్ల మాత్రమే అయింది."

రెడ్డి ఎల్లా గబాలున పైకిలేచాడు. తలగుడ్డను విప్పి, విదిలించి క్రింద పరిచాడు.

"కూచోండి బాబూ! నా మాటలు నాలుగూ వినండి. ఆపైన మీ దయ" అన్నాడు.

"నా కవతల బోలెడన్ని పనులున్నాయి. తొందరగా చెప్పెయ్యాలి మరి!" అంటూ శేషయ్యగారు కాస్తాబెట్టు సరిచేశారు.



ఎల్లారెడ్డి తను తొడుక్కున్న చొక్కాను పైకి తీశాడు. తీసిన చొక్కాను శేషయ్యగారి ఎదుట పరిచాడు.

ఉన్నట్టుండి ఏవరో పైనబడి దౌర్జన్యం చేసినందుకు చిహ్నంగా చొక్కా అంతటా చిరుగులు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా లోపలి వైపు జేబీ రెండు వైపులా చిరిగి పోయి క్రిందికి వేలాడుతోంది.

"ఈ జేబులో పది పచ్చ నోట్లుంచుకుని కోడెల బేరానికి బయల్దేరాను. బయల్దేరివాణ్ణి బుద్ధి గడ్డితిని ఈవూర్లో వచ్చిపడ్డాను. కోడెలూ వచ్చాయి. నారప్పతో బేరమూ కుదిరింది. అక్కడే అన్నంతిని, అరుగు బయట పడుకున్నానా. ఒళ్ళు తెలియకుండా నిద్రపట్టింది. హఠాత్తుగా ఓ ఆడగొంతుక కుయ్యో, మొర్రో అని అరవడం వినిపించి లేచికూర్చున్నాను.



కూచున్నానో లేదో ఇద్దరుమనుషులు సుడిగాలిలా వచ్చి నాపైన దూకేశారు. ఒకడు నా చేతుల్ని వెనక్కు విరిచి పట్టుకున్నాడు మరొకడు, చొక్కా అంతా గాలించి జేబులో ఉన్న డబ్బును కాజేశాడు. ఇంతలో ఇరుగు పొరుగు వాళ్ళందరూ అక్కడికి వచ్చేశారు. ఆ సందడిలో నేనేమీ తప్పు చేయలేదంటే నమ్మేవాళ్లెవరూ లేరు. జడివానలా దెబ్బలు పైన బడుతుంటే, అక్కడ నిల్చోవడంవల్ల ఒళ్ళు హూనం కావడం తప్పితే మరొక లాభంలేదు! కాలికొద్దీ పరుగు తీశాను. దుడ్డుకర్రలు నన్ను తరుముతున్నాయి. నేను పరుగిడుతున్న వైపు రాళ్ళు



గూడా విసిరారు...."

కరణంగారు ఆలోచనలో పడ్డారు.

నాలుగైదు నిమిషాలకు ఆయన తేరుకుని "ఐతే నువ్వనేదేమిటి! ఆ ఆడమనిషి కుయ్యో, మొర్రో అని అరవడానికిన్నీ, నీకున్నూ సంబంధం లేదంటావు. అంతేగదూ!" అంటూ సూటిగా ప్రశ్నించారు.

"రామ రామ! పచ్చని చెట్టుక్రింద నిల్చుని చెబుతున్నాను, బాబూ? ఆమె ఎందు కరిచిందో నాకు తెలియదు. అసలావిడ వెలుపలికి వచ్చిందని గూడా నాకు తెలియదు."

కరణం గారిక్కడ ఓ గమ్మత్తయిన ప్రశ్న వేశారు:

"ఆవిడ వెలుపలికి వచ్చిందనీ, నీ మంచం దగ్గరే తారట్లాడుతోందనీ తెలిసి వుంటే నువ్వేం జేసేవాడివి?"

ఎల్లారెడ్డి తెల్లబోయాడు. "అదేమిటి బాబూ! అంత ఒళ్లెరుగని శివమా! ఇది పరాయి వూరని నాకు తెలియదూ!"

"అదీ, అదీ! ఐతే యిందులో ఏదో కిటుకుందన్న మాట!" అంటూ శేషయ్య గారు మళ్ళీ ఆలోచనలో పడ్డారు.

"నా మాట మీద మీకు నమ్మకం కలగడంలేదా బాబూ!" దీనంగా అడిగాడు ఎల్లారెడ్డి.

"అహఁ అది కాదు. ఈ నారప్ప ఎలాంటి వాడైంది నాకు తెలుసు. తల్లి పుట్టి నిల్లు మేనమామకే తెలియక పోతుందా? కానీ ఆతడు పన్నిన కుట్రలో అన్నెం పున్నెం ఎరుగని కనకం గూడా ఎందుకు పాలుపంచుకున్నది? అదేనా విచారం. పోనీలే.... యిప్పుడు నువ్వేం చేయదల్చుకున్నావు?"

"రాత్రికి రాత్రే పోలీసు స్టేషనుకు పరుగెత్తి రిపోర్టిద్దామనుకున్నాను...."

"రిపోర్టివ్వడం సులభమే! కానీ

సాక్షుల్ని సంపాదించటం?"

"అవును. అందుకనే ఆ: ని మాను కున్నాను. జేబు.లో ని ఁబ్బు ధార బోసుకుని మా వూరికి మాత్ర ఎలా వెళ్ళగలను? ఏ ముఖం పెట్టుకు వీధుల్లో తిరగ్గలను? పరువుగా బ్రతికిన ఎల్లారెడ్డి పిచ్చిపుల్లయ్య క్రింద చలామణి కాలేడు. నాకేం పెళ్ళామా. బిడ్డలా? లేదంటే అమ్మా, అయ్యా ఉన్నారు. ఆ స్తి పాస్తు లున్నాయి కనుక ఎవరో ఒక వాళ్ళ కష్టాను కడతేర్చకపోరు. ఇక నా చేత నయింది."

"ఏమిటది?"

ఎల్లారెడ్డి మౌనం సాధించాడు.

శేషయ్యగారు పక్కున ర్వేశారు. "ఎంత పిచ్చివాడివి ఎల్లారెడ్డీ బాకులతో బిడువాలతోనే కార్యాన్ని సాధించదలచు కుంటే యిక భగవంతుడు మ నిషికి తెలివి తేట లిచ్చిందెందుకు? వివాదాలనీ, వ్యవహారాలని విరంతరమూ కోర్టులకు చెడ దిరిగే నారప్ప, గిత్తల బేరాని వూళ్ళో కొచ్చిన విన్ను గూడా పద్మవ్యూహంలో యిరికిస్తాడా? చూస్తాను. న్యాయమనేది నీ కొకటి? నా కొకటిగాదు, దీని అంతే మిటో కనుక్కోనిదే నేనూ పనునేవాణ్ణి గాను...."

"బాబ్బాబూ! అంత పనీ చేశారంటే మీ ఋణాన్ని ఈ జన్మలో తీర్చుకో లేను."

"ఐతే ఒక షరతు. నువ్వు రెండు రోజుల పాటు మా యింట్లోనే ఉండి పోవాలి. బయట ముఖం చూపించ గూడదు."

"మీరేం చేయమన్నా చేస్తాను."

వాగుల్లో వంకల్లో తిప్పించి, తోపుల్లో కొంత దూరం నడిపించి శేషయ్యగారు ఎల్లారెడ్డివి దొడ్డి గుమ్మం గుండా తమ యింట్లో ప్రవేశపెట్టారు. మర్గమధ్యంలో ఆ యిద్దరూ దాదాపు మౌనంగానే ఉండి పోయారు. లేదంటే ఓ మామిడితోపులో ఆదిశేషయ్యగారు ఎల్లారెడ్డి పైకి ఓ ప్రశ్నను సంధించారు.

"ముఖ్యమైన ప్రశ్న ఎల్లారెడ్డీ! ఒకటి రెండు గంటల్లో ఒకమనిషి తత్వాన్ని తెలుసుకో గలగడం సాధ్యం కాననుకో; కానీ కొత్తగా మన మెవరిని కలుసుకున్నా మొదటి చూపులోనే వాళ్ళని గురించి మన కొక అభిప్రాయం కుదిరిపోతుంది. మరి కనకమ్మను గురించి నీ అభిప్రాయం యేమిటి? నీ డబ్బును కాజేయడంలో ఆమె తన తండ్రికి సాయపడి ఉంటుందని నువ్వు నమ్మగలవా, పోనీ!"

"ఆవిడ ముఖంలో కల్లాకపటం కని పించని మాట నిజమే! కానీ జరిగిన విషయం యిలా జరిగింది."

"అవును మరి! ఇందులో ఎక్కడో ఒక అసంగతమున్నట్టు నేనాదినుంచీఅను కుంటూనే ఉన్నాను."

* * *


ప్రెరట్లో కొబ్బరిచెట్టు మీద కాకులు రెండు కా కా అని మేలుకొలుపులు పాడి అలసిపోయిన తర్వాత కనకం ఉన్నట్టుండి పడకమీద లేచి కూచుంది. తెల్లవారి విద్రలేవగానే ఒంటి కాకి కని పించడం చెడ్డ అనీ. అవి జంటగా కని పించడం మంచిదనీ ఎవరో చెప్పిన మాట కనకమ్మ స్మృతిలో మెదిలింది. ఆమె లోలోపలే నీరసంగా నవ్వుకుంది. తనకిక కలగబోయే మంచి చెడ్డ లేము న్నాయి? అవును, కనకమ్మను విధి— కాకుంటే నారప్ప పదిహేడేళ్ళ వరకు మాత్రమే బ్రతుక నిచ్చారు. ఆ తర్వాత గూడా ఆమె జీవిస్తూనే ఉన్నా, యిది బ్రతుకు క్రింద జమకట్టదగింది గాదు. ఏటిలోనుంచి ఒక కాలువ బయలుదేరు తుంది, అది ప్రవహించినంత దూరం ప్రవహిస్తుంది. మధ్యలో ఒక గండి ఆ కాలవనీటినంతా మ్రింగేసి కూచుంటుంది. గండిని పూడ్చితే గానీ ఆ పైన కాలువ సాగదు. భూమి సారవంతంగాదు, పైర్లు పండవు.

'అయ్యో! భళ్లుమని తెల్లవారి పోయినట్టుందే!' అనుకుంటూ కనకం చీపురు చేతబట్టుకుని గబగబా వెలుపలికి వచ్చింది. తొలికోడి కూతతోనే లేచి చెత్త తోసి. కళ్ళాపు చల్లి. ముగ్గులు పెట్టి మసక మసక చీకటిలోనే బిందె చంక నుంచుకుని కోనేటికి బయలుదేరడం కనకమ్మ వాడుక నీళ్లు తెచ్చి అంట్లు తోమడం ముగించే సరికి బారెడు ప్రొద్దె క్కేది. ఈ రోజంతా తారుమారయింది అప్పుడే మల్లేశ్వరుడి గుట్టపైన కెంపు రంగులు పేరుక పోయాయి. కనకం నడుము వంచి తీగలా కదలిపోతూ చెత్త చిమ్మసాగింది.

ఆమె తపులన్నీ రాత్రి తన కళ్ళ ఎదుట జరిగిన దృశ్యాల చుట్టూ తారట్లాడు తున్నాయి.

కనకం రెండు మూడు సార్లు మాత్రం బయస్కోపు చూచింది. బయస్కోపులో తెరమీదికి మనుష లొస్తారు. మాట్లాడు కుంటారు. నవ్వుకుంటారు. కీచులాడు కుంటారు, వెళ్ళిపోతారు. సరిగ్గా అలాగే ఆ 'నడిరేతిరి' వేళ ఒక దాని తర్వాత ఒకటిగా జరిగిపోయిన సంఘటనలు ఆమెకు వరుసగా జ్ఞప్తికి రాసాగాయి. పగలంతా పనిబాట్లతో విసిరి వేసారిపోయి ఉండడంవల్ల తనకు పడుకోగానే ఒళ్ళు తెలియకుండా నిద్రపట్టింది. నిద్రలోనాన్న పిలవడం వినిపించి లేచి కూచుంది. ఆయన కొట్టంలో ఆవు తెంచుకున్న ట్టుంది, వెళ్ళి చూడమన్నాడు. ఆవులు తెంచుకున్నా. అర్ధరాత్రప్పుడు కుక్కలు మొరిగినా ఆయన బయటికి వెళ్ళి చూచి రావడానికి పాలుమాలేవాడు కాదు. ఆయ నకు ఒంట్లో కులాసాగా లేదేమోనని

తనులేచి తలుపు తెరచుకుని వెలుపలికి వచ్చింది. ఆకాశాన మబ్బులు పట్టున్నాయి కళ్లు పొడుచుకున్నా కానరాని కటిక చీకటి. కొట్టంలో ఎక్కడివు లక్కడ మ్రావిమొద్దుల్లా పడుకొని ఉన్నాయి. తన క్కడ కాసేపు నిలబడి ఇంటివైపుగా రావాగింది. ఈ పందిరి దగ్గర, యిదే చోట అతను తన చేతిని పడిచి పట్టు కున్నాడు. ఆ సంఘటన జ్ఞప్తికి రాగానే కనకమ్మకు గుండె జల్లుమంది. తను కుయ్యో. మొర్రో అని అరుస్తూ అతడి చేతిని కొరికి వేయబోయింది. గోళ్ళతో రక్కేసింది. కానీ అతడు తనను నాలు గైదు క్షణాలపాటు వదలిపెట్టలేదు!




చెత్త చిమ్ముతూ చిమ్ముతూ ఉన్న కనకం కళ్ళకు నేలపైన నల్లని దారలతో ఓ చిన్న తాయత్తు కనిపించడంతో ఆమె చీపురు క్రింద పారవేసి తాయత్తును చేతికి తీసుకుంది. ఆ తాయత్తు వీరాసామిది!

కనకం మనసులో అనుమానాలు తెరలు తెరలుగా క్రమ్ముకోసాగాయి.

తను కేక పెట్టగానే నాన్న యింటి లోపలినుంచి పరుగెత్తి వచ్చాడు. కానీ ఈ వీరాసామి ఎక్కడ నుంచి వచ్చి నట్టు?

అటువైపు నుంచీ నాన్నా యిటు వైపు నుంచీ వీరాసామి ఒక్కసారిగా ఎల్లారెడ్డి పడుకున్న మంచంపైన దూకారు తన చేతిని పట్టుకున్నవాడు ఎల్లారెడ్డి అయితే అతడంత తొందరగా మంచం దగ్గరికెలా పారిపోగలుగుతాడు. ఎల్లారెడ్డి పొరుగూరివాడు. అతడికింత ధైర్యం ఎక్కడినుంచి వస్తుంది? అసలు ఆవు పగ్గం తెంచుకోక పోయినా నాన్న ఎందుకలా చెప్పినట్టు? ఆ చీకట్లో నిలు వెల్లా ముసుగెట్టుకుని తనపైన పడ్డవాణ్ణి తనెందుకు ఎల్లారెడ్డి అనుకోవాలి? అతడు వీరాసామి ఎందుకు కాగూడదు?

ఇరుగు పొరుగు వాళ్ళందరూ అక్క డికి పరుగెత్తి వచ్చేలోపుగా నాన్న వీరా సామితో కలిసి ఎల్లారెడ్డితో పెనగు లాడడం తను లీలగా చూడగలిగింది. నిజంగా అతడు తప్పిదమే చేసివుంటే వావు పరుగుతో దూరంగా పారిపోయి వుండడా? అనుమానాలతో కనకం తల గిర్రున తిరుగసాగింది. గడచిన రాత్రి భోజనాలైన తర్వాత నారప్పా, వీరా సామి పెరట్లో చిక్కుడు పాదు దగ్గర కూర్చుని చాలా సేపు గుసగుసలుపోవడం కనకమ్మ చూచింది. ఆ చిమ్మ చీకట్లో ఎల్లారెడ్డి ప్రాణాలు దక్కించుకోడానికి వూళ్ళోనుంచి పారిపోయిన తర్వాత నారప్ప రాత్రికి రాత్రే దేన్నో గాదిక్రింద పెట్టెలో దాచిపెట్టడం ఆమెగమనించింది పూర్వాపరాలను సమన్వయించుకున్న కొద్దీ ఆమె బుద్ధికి యిందులో ఏదో గూడుపుఠాణీ వుందన్న విషయం స్పష్టంగా భాసించింది.

కనకం చెత్తతోసింది. కళ్ళాపు చల్లింది. ముగ్గులు వేసింది. నీళ్ళు తెచ్చింది. అంట్లుతోమింది. అన్నిపనులూ పరధ్యానంగానే చేసింది.

ఇంకా అన్నం కాలేదేమని వేగిరించి, పదకొండు గంటలకే భోజనం కానిచ్చి నారప్ప కోడెల్ని పట్టుకుని పొలం మీదికి పోయిన తర్వాత కనకం కాస్తా వూపిరి త్రిప్పుకోడానికి వీలయింది.

ఆమె వీధి తలుపు గడియవేసింది. మెల్లగా పడమటింట్లో ప్రవేశించింది. ఖాళీగాదెను ప్రక్కకు జరిపింది. నేలకు సమంగా పంచివున్న బండను పైకెత్తి లోపలినుంచి ఒక డబ్బారేకుల పెట్టెను పైకి తీసింది.

ఏడు సముద్రాల కవతల మర్రిచెట్టు తొర్రలో ఎక్కడో నిక్షిప్తమై వున్న మాయల మరాఠీ ప్రాణంలా నారప్ప పంచప్రాణాలూ ఆ డబ్బారేకుల పెట్టె తోనే పదిల పరచబడి ఉన్నాయి. అలా గని ఆ పెట్టెలో డబ్బుందనీ కాదు. డబ్బును డబ్బుగా గాక ప్రోనోట్ల రూపంగా దాచిపెట్టుకోడమే నారప్ప కిష్టం. డబ్బుచేతిలో వుంటే హరించుక పోతుంది. ప్రోనోటుగా వుంటే పిల్లలు పెడుతుంది. ఈ ఆర్థిక రహస్యం నార ప్పకు తెలిసినట్టు మరొకరికి తెలియదు.

కనకం మూత తీసింది. ప్రోనునోట్ల

దస్తావేజుల్ని విదిలించిరది. అందులో నుంచీ పది వచ్చునోట్లు క్రింది కి జారాయి.

ఆ నోట్లను కనకం చేతి తో తాక లేక పోయింది. తాకినంతసేపూ ఆమెకు శరీర మంతటా తేళ్ళూ, జెర్రులూ ప్రాకినట్టు తోచింది. తన తండ్రి దయాదాక్షిణ్యాలు లేకుండా పైసలుతో సహ వడ్డీ వసూలు చేసే కటిక వాడని ఆమెకు తెలుసు. ఎంగిలి చేతితో కాకి నదిలించని పరమలుబ్ధుడని ఆమెకు తెలుసు. కానీ అతడీ లాంటి పనికి గూడా ఒడిగట్ట గలడని మాత్రం ఏనాడు అనుకోలేదు.

కనకం మొదలు నరికిన అరటి చెట్టులా ఆ పెట్టె దగ్గర అలాగే కూలబడి పోయింది. తనను వేసి ల్చుకోడానికి కావలసినంత డబ్బు అందుబాటులో వుండగా నారప్పకు పెడబుద్ధు లెందుకో కనకానికి అర్థంకాలేదు. అతడి దౌష్ట్యాన్ని తలచుకున్న కొద్దీ ఆమె కంపించి పోయింది.

జేబులోనుంచి ఒక కావలా కాసు జారి పోతే యింటా బయటా తెగవెదికి అది దొరికేదాకా నిద్రపోలేని మనిషికి ఒక్కసారిగా పది వందల రూపాయలు చేజారి పోతే కలిగే మనోవ్యధ ఎందుకర్థం గాదు. ఈయనకా మగబిడ్డలు లేరు. తన బ్రతుకా యిలా తెల్లవారి పోయింది. ఈ డబ్బంతా ఏం కావాలని? లేదంటే ఎవరినో దత్తుకు తెచ్చుకో వాలంటారు. చీమల్లా పుట్టలు బెట్టి,వాటిని పాములకు మిగిల్చి వెళ్ళడం ఏం సార్థకమో. మరి!

కనకమ్మ తలలో వున్నట్టుండి ఒక ఆలోచన మెరపులా మెరిసింది. వెంటనే ఆమె ఆ డబ్బును దస్తావేజులతో బాటు పెట్టెలో వుంచి మూతవేసి దాన్ని ఎప్పటి లాగే యథా స్థానంలో వుంచేసింది.

అప్పటికి ప్రొద్దుపడమటికి వ్రాలింది. కనకం గబగగబా నాలుగు మెతుకులు నోట్లో వేసుకుని తిన్న శాస్త్రం ముగించింది. ఆ తరువాత దొంతిని దించి క్రింది కడవలోనుంచి ఒక చిన్న మూటను పైకితీసింది. అందులో తను అత్తగారింటి నుంచీ తెచ్చుకున్న ముహూర్తం చీరా, రవికా వున్నాయి. ఆ చీర మడతల్లో నిమ్మళంగా నిద్రపోతున్నట్టున్న వంద రూపాయల నోట్లను చేతికి తీసుకుంది. జాగ్రత్తగా లెక్కపెట్టింది.

కొత్త కోడలితనం కొడిగట్టిన దీపమై పోయిన దుర్దినాల్లో జరిగిన సంఘటన జబ్బుతో తీసుకుంటూ మంచం పైన పడివున్న యింటి యజమాని కనకాన్ని దగ్గరికి పిలిచాడు. "చూడుకనకం! మీ నాన్న ఆస్తికోసం ఆశపడి నిన్ను నా కిచ్చి పెళ్ళి చేశాడు. నేనయినా ఏమంత పెద్ద మనిషిని? నూరేళ్లు బ్రతకలేక పోయినా అన్న పేరాశతో నీ మెడలో పుస్తె కట్టాను. ఇప్పుడేమైంది? నీ బ్రతుకిలా రాళ్ళ వంక దగ్గర తెల్లారింది. ఈ నా ప్రాణం కాస్తా గుటుక్కు మనగానే మీ నాన్న ఆస్తి నమ్మి డబ్బు కాజేసుకుని నిన్ను తన వెంట తీసుకెళ్ళి పోతాడు. డబ్బు దెయ్యం యెవరినైతే పట్టుకుంటుందో వాళ్ళు తామున్నూ సుఖపడరు ఎదుటి వాళ్ళనీ సుఖపెట్టరు. యెందుకైనా మంచిది. ఈ డబ్బు నీ దగ్గరుంచుకో. ఇది నీ దగ్గరున్నట్టు ఎవరికీ తెలియనివ్వొద్దు...."

వికరంగా పదినోట్లు. వెయ్యి రూపాయలు,

ఈ డబ్బుతో తనేం చేసుకునేటట్టు? కనకం చాలాసార్లు ఆలోచించి చూచింది. చీరలు కొనుక్కోవచ్చు. కానీ యెవరు చూచి ఆనందించడానికి? నగలు చేయించుకో వచ్చు. కానీ బరువు చేటుగాకపోతే నగలవల్ల తన కొదిగే దేముంది?

దీనితో యిప్పుడొక అవసరం వచ్చినట్లు తోచింది కనకానికి. దీన్ని తీసుకెళ్ళి శేషయ్యగారి చేతిలో పెట్టాలి.ఆయన యెలాగైనా ఎల్లారెడ్డిని వెదికి పట్టగలడు. 'ఇదిగోనయ్యా నువ్వు పోగొట్టుకున్న డబ్బు' అంటూ అతడికిది అందజేయనూ గలడు.

బ్రతికినందుకు కనీసం ఒక మంచి పనైనా చేస్తే, ఆ తరువాత భగవంతుడున్నాడు

## 3

"పెద్దమ్మా! పెద్దమ్మా!" అంటూ కనకం శేషయ్యగారింట్లో అడుగు పెట్టింది.

లక్ష్మమ్మ నడవలో లేదు. వంట గదిలో కనిపించలేదు, కనకం పెరట్లోకి దారితీసింది.

చీరమొలకలకు పాదులు చేస్తున్న వెనుదిరిగి కనకం వైపు చూస్తూ "ఏమిటే కనకం! పలుకుతూ వున్నా వినిపించుకొవే ఏమొచ్చి పడింది? మీ అయ్య అదృష్టం బాగుండి మళ్ళీ కోడెల బేరగాడెవడైనా వచ్చి దిగాడా ఏమిటి?" అంది.

కనకం బిత్తర పోయింది. ఐనా అంతలో తేరుకుని "అబ్బే. అదేంలేదులే పెద్దమ్మా! పెద్దయ్య గారెక్కడున్నారు?". అని ప్రశ్నించింది.

---

* జడ్జి: ఏరా రంగా! త్రాగొచ్చి పోలీసు స్టేషనులో గొడవ చేసావట ఇనస్పెక్టరును పట్టుకు కొట్టావట!

త్రాగుబోతు రంగడు: ఇల్లనుకొన్నానయ్యా! అయ్యగార్ని మా ఆడోళ్ళనుకున్నాను దొరా

—భూపతి సూర్యనారాయణ, హైదరాబాద్.

"మీ పెద్దయ్యగారిని నేనేమైనా కొంగున మూటగట్టుకుని తిరుగుతున్నానా? ఉంటారు చూడు. యింట్లోనే వుండాలి.''

శేషయ్యగారు యింట్లో వున్నట్టయితే నూటికి తొంభై పాళ్ళు కచేరీ గదిలోనే ఉంటారని కనకానికి తెలుసు

ఓర వాకిలిగా మూసి వున్న తలుపును వెనక్కు తోసి కనకం గదిలో ప్రవేశించింది.

వగం పడుకున్నట్టుగా గోడకానుకుని పైకప్పు వంక చూస్తున్న ఎల్లారెడ్డి అడుగుల సవ్వడి వినగానే ఉలికి పడ్డాడు.

కనకం కనిపించగానే తత్తరుబాటుతో "నువ్వా! నువ్వా!" అన్నాడు.

"మీరా!" అంది కనకం తెల్లబోతూ.

"అవునేన్నే! దెబ్బలకి చావకుండా యింకా బతికే ఉన్నాను."

కనకం తలవంచుకు నేలవైపు చూస్తూ ఉండి పోయింది. ఏం చెప్పాలో యెలా చెప్పాలో నిర్ణయించుకోడానికి ఆమెకు కొంత సేపు పట్టింది.

"ఉదయం కొట్టంలో చెత్తతోస్తుండగా ఈ డబ్బు దొరికింది. పెద్దదై ఉంటుందనుకున్నాను. పెద్దయ్యగారి చేతికిస్తే ఆయన మీకు చేర్చగలరని తీసుకొచ్చాను....''

"ఏదీ, యిలా యివ్వు ..." ఒక్క విసురుతో డబ్బు చేతికి తీసుకున్నాడు ఎల్లారెడ్డి. పొట్లం విప్పాడు. నోట్లకేసి పరిశీలనగా చూచాడు. పెదవి విరిచాడు. "ఈ డబ్బు నాది కాదు" అంటూ విప్పిన పొట్లాల్ని అలాగే నేలపైకి గిరవాటు పెట్టాడు.

"చూడమ్మా యీ నా డబ్బెలా పోయిందో నాకు తెలుసు. అది పోయిందానికి నేను చింత పడడం లేదు. నాకు డబ్బు ముఖ్యంగాదు. పరువు ముఖ్యం. నిన్నటి రాత్రితో నా పరువు నట్టేట కలిసింది. దెబ్బకు దెబ్బ తీసేదాకా నేను నిద్రపోయే వాణ్ణిగాను.''

కనకం కళ్ళల్లోని చెమ్మదనం కన్నీటి ముత్యాలుగా రూపుకట్టింది. ఆమె దిక్కులు చూచింది. ఏం చెప్పాలో తోచక బిక్కచచ్చింది

సరిగ్గా ఈ సందర్భంలో ఎల్లారెడ్డి ఒక అనుచితమైన పని చేసేశాడు.

ఒక్క ఉదుటుతో కనకం చేయి పట్టుకుని "కనకం, నువ్వొక మాట చెబితే నేను వెళ్ళిపోతాను. రాత్రి నీ చేయిపట్టుకున్న వాణ్ణి నేనేనని నువ్వనుకుంటున్నావా?"

పులిమీద పుట్రలా అప్పుడింకొక పరిణామం విరుచుక పడింది.

"ఏం ఒకక్షణం. యింకొక క్షణం అలాగే వుండండి చూద్దాం....'' అంటూ హఠాత్తుగా గదిలోకి వచ్చేశారు శేషయ్యగారు. నివ్వెరపోయి ఎక్కడి వాళ్ళలాగే నిల్చున్న ఆ యిద్దరి వైపు చూస్తూ కొనసాగించారు.'' చూశావా ఎల్లారెడ్డీ! పేరుకు మాత్రమేగాదు. మా కనకం గుణంలో కూడా బంగారమే! రాత్రి నువ్వొక పని చేశావో లేదోగానీ ఇప్పుడు కనకం చేతిని పట్టుకున్న మాట నిజం. మగవాడి పరువు ఎక్కడుంది? చేబట్టిన ఆడదాన్ని మళ్ళీ విడిచి పెట్టక పోవడంలోనే ఉంది. అవునంటావా ఎల్లారెడ్డీ?

ఎల్లారెడ్డి శేషయ్యగారి వైపు నివ్వెరపోయి చూస్తున్నాడు. కనకం చేయి విడిపించుకోడం గూడా మరచిపోయి శేషయ్యగారి కేసి దిగాలు పడి చూస్తోంది.

## 4

మరునాటి ఉదయం తెల్లవారే సరికి కనకం యింట్లో కనిపించడం లేదన్న వార్త ఊరంతా పొక్కింది. నారప్ప తోటలూ దొడ్లూ వెదికించాడు. బావులూ గాలించాడు. బంధువుల వూళ్ళకు మనుషుల్ని పంపి చూచాడు.

ఈ తతంగాలన్నీ జరిగిపోయిన తర్వాత ఒకనాటి టపాలో ఊళ్లో వున్న పెద్దల కందరికీ పేరు పేరునా శుభలేఖలు బట్వాడా అయ్యాయి.

వరుడు ఎల్లారెడ్డి. వధువు కనకం. పెళ్ళి. సకుటుంబపరివారంగా వచ్చి వధూవరులను ఆశీర్వదించి పోవలసిందని ఆహ్వానం.

లబోదిబోమని మొత్తుకుంటూ నారప్ప శేషయ్యగారి లోగిల్లోకి వచ్చిపడ్డాడు.

"సంతోషించవలసింది పోయి ఎందుకేడుస్తావు నారప్పా? నీకు తెలియదా? ఎవడు సృష్టించిన భూతం వాడినే మ్రింగేస్తుందట. మంచి చెడిపోయిందీ లేదు. చెడు బాగుపడిందీ లేదు'' అన్నారు శేషయ్యగారు.

